

పత్తి సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

## అధిక సాంద్రత పత్తిసాగుతో లాభాలు పొందొచ్చు

రఘునాథపల్లి, నవంబర్ 17 : రైతులు అధిక సాంద్రత పత్తిసాగుతో అధిక దిగుబడి, లాబాలు ఆర్జించవచ్చని శాస్త్రవేత్త బీ అనిల్‌కుమార్ సూచించారు. మండలంలోని రామన్నగూడెంలో శుక్రవారం అధిక సాంద్రత పత్తి సాగుపై రైతులకు ఏరువాక కేంద్రం భువనగిరి, కేంద్ర పత్తి పరిశోధనా సంస్థ నాగాపూర్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక సాంద్రత పత్తిసాగు ఎటువంటి నేలలోనై పత్తి సాగు చేసుకోవచ్చన్నారు. ఎకరాకు సుమారు 9 నుంచి 13 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని తెలిపారు. పత్తిసాగులో ఒకేసారి పూత, కాయలు రావడంతో పంటను ఒకేసారి ఏరుకోవాల్సి ఉంటుందన్నారు. వెంటనే పత్తి చెట్లను తొలగించి ఆరుతడి పంటగా రెండో పంటను సాగుచేసుకోవచ్చని దీనిపై రైతులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త రాజామధుశేఖర్, వ్యవసాయ అధికారి కాకి శ్రీనివాస్‌రెడ్డి, రాశి విత్తన సంస్థ మేనేజర్ రాజిరెడ్డి, మనోజ్, వెం కటేశ్వర్లు, చంద్రశేఖర్, రైతులు రామకృష్ణారెడ్డి, నర్సిరెడ్డి, భాస్కర్ పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ బహిరంగ సభకు తరలిరావాలి



ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ చాడ సరితారెడ్డి, కుడా మాజీ డైరెక్టర్ బిల్లా యాదగిరి

వేలేరు, నవంబర్ 17: ఈ నెల 20న ఘన్‌పూర్ నియోజకవర్గంలోని చాగల్లులో నిర్వహిస్తున్న సీఎం కేసీఆర్ భారీ బహిరంగ సభకు కార్యకర్తలు, బీఆర్‌ఎస్ శ్రేణులు, ప్రజలు భారీగా తరలిరావాలని జడ్పీటీసీ చాడ సరితారెడ్డి, మండల కోఆర్డినేటర్, కుడా మాజీ డైరెక్టర్ బిల్లా యాదగిరి కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి ఆదేశాల మేరకు.. శుక్రవారం రెండో రోజూ ఎన్నికల ప్రచారాన్ని వేలేరులో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రతి ఒక్కరిని కలుస్తూ సీఎం సభకు తరలివచ్చి భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళలు, బీఆర్‌ఎస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికుడికి ఆర్థిక సాయం అందజేత

చిల్పూరు, నవంబర్ 17 : మండలంలోని కృష్ణాజిగూడెంకు చెందిన పారిశుధ్య కార్మికుడు కిన్నెర సాయిలు అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సర్పంచ్ పుట్ట అంజలిదేవీరవీందర్‌రెడ్డి, ఎంపీటీసీ సాదం నర్సింహులు, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు రాజయ్య కుటుంబసభ్యులకు ఆర్థిక సాయంగా రూ.6 వేలు అందజేశారు. మాజీ సర్పంచ్‌లు సాదం వెంకటయ్య, ఎర్రబెల్లి చేరాలు, సాదం భీమయ్య, సాదం రాజు, మాజీ ఎంపీటీసీ ఇస్సాక్, మల్లారెడ్డి, డాక్టర్ బత్తిని వెంకట్రాజం బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్‌ల పరిశీలన..

ధర్మసాగర్, నవంబర్ 17 : మండలంలోని పెద్దపెండ్యాల, కరుణాపురం గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లను కేంద్ర ఎన్నికల పర్యవేక్షణ అధికారి, ఐఏఎస్ రావీశ్ గుప్త శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు. పెద్దపెండ్యాల జడ్పీఎస్‌ఎస్‌లో బూత్ నంబర్ 88 నుంచి 92 వరకు కరుణాపురం ప్రాథమిక పాఠశాలలో 93 బూత్‌లను పరిశీలించారు. ఈ నెల 30న అసెంబ్లీ ఎన్నికలు నిర్వహిచనున్న నేపథ్యంలో ఆయన పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. పోలింగ్ బూత్‌ల వద్ద కరంట్, నీటి వసతి ఉన్నాయా? అని స్థానిక ఎంపీడీవో జవహర్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఏర్పాట్లపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఎంఆర్ఐ శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి కృష్ణమూర్తి ఉన్నారు.

## జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

చిల్పూరు, నవంబర్ 17 : మహబూబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ సబ్ జూనియర్ సెలక్షన్‌లో విద్యార్థులు ప్రతిభ చూపారు. జాతీయ స్థాయి పోటీలకు రాజవరం జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన వరికుప్పల మహేశ్, మల్కాపూర్ జ్యోతినికేతన్ పాఠశాలకు చెందిన కనుకం జాయ్ డిసెంబర్ 24 నుంచి జనవరి 2 వరకు నిర్వహించే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని జిల్లా షూటింగ్ బాల్ ప్రధాన కార్యదర్శి అన్నెపు కుమార్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను జనగామ జిల్లా పరిషత్ చైర్మన్, జిల్లా పార్టీ అధ్యక్షుడు సంపత్‌రెడ్డి, రాజవరం గ్రామ సర్పంచ్ మారెపల్లి తిరుమలాకృష్ణామోహన్‌రెడ్డి, ఎంపీటీసీ శ్యామ్‌కుమార్‌రెడ్డి, రాజవరం జిల్లా పరిషత్ పాఠశాల హెచ్‌ఎం గోవర్ధన్, మల్కాపూర్ జ్యోతినికేతన్ ప్రిన్సిపాల్ బట్టు మేరీజెన్, పాఠశాల ఉపాధ్యాయుల బృందం, పీఈటీలు కుమార్, అజయ్ అభినందించారు.

# మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలి

- మండలంలో మరో వేయిమందికి శిక్షణ
- ఫుడ్‌ప్రాసెసింగ్ యూనిట్లతో అనుసంధానిస్తాం..
- ఉపాధి అవకాశాలను పెంపొందిస్తాం
- కడియం శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపించాలి
- ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి

లింగాలఘనపురం, నవంబర్ 17 : మహిళలు ఆర్థికంగా సమాజంలో నిలదొక్కుకోవాలని, మగవారితో సమానంగా జీవించాలనే ఉద్దేశంతోనే పీఎస్‌ఆర్ ఫౌండేషన్ (పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఫౌండేషన్) ఆధ్వర్యంలో మండలంలో వెయ్యి మంది మహిళలకు కుట్టు మిషన్‌లో శిక్షణ చేపట్టినట్లు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మండలంలో వేయి మంది మహిళలకు చేపట్టిన కుట్టుమిషన్ శిక్షణ ముగింపు సందర్భంగా, నెల్లుట్లలో భ్రమరాంబ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం ముగింపు సమావేశం, మహిళల ఆత్మీయ సమ్మేళనాన్ని జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ నేడు రాజకీయంగా, సామాజికంగా ఉద్యోగ, ఉపాధి రంగాల్లో మహిళలు దూసుక పోతున్నారన్నారు. వారికి ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకే కుట్టుశిక్షణ కార్యక్రమాన్ని పీఎస్‌ఆర్ ఫౌండేషన్ ద్వారా చేపట్టామన్నారు. జడ్పీటీసీ వంశీధర్‌రెడ్డి కోరికతో, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి సూచనతో ఈ మండలంలో వేయి మందికి కుట్టు శిక్షణ చేపట్టామన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న ప్రతి మహిళకూ తమ సంస్థ ఆధ్వర్యంలో ఓ కుట్టు మిషన్‌ను అందిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున వాటన్నిటినీ జడ్పీటీసీ ఆధీనంలో ఉంచామని తెలిపారు. శిక్షణ సమయంలో మహిళలకు ప్రతీ రోజూ భోజన సదుపాయాన్ని తమ సంస్థ అందించిందన్నారు. మహిళలంతా రాజకీయాలకు అతీతంగా కడియం శ్రీహరికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి, సీఎం కేసీఆర్‌కు కానుకగా అందించాలని పిలుపునిచ్చారు.



సమావేశానికి హాజరైన మహిళలు, నాయకులు

### ప్రతి మహిళకూ.. ప్రతి నెలా రూ. 30వేల ఆదాయం : కడియం శ్రీహరి

కుట్టు మిషన్ శిక్షణ తీసుకున్న ప్రతి మహిళకూ ప్రతి నెలా రూ.30 వేల ఉపాధి పొందేలా అవకాశాలను కలిగిస్తామని స్టేషన్‌ఘన్‌పూర్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. నెల్లుట్ల భ్రమరాంబిక ఫంక్షన్‌హాల్‌లో నిర్వహిచిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కళ్లెంలో ఫుడ్‌ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ధర్మసాగర్ తదితర ప్రాంతాల్లో ఈ యూనిట్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ యూనిట్లతో కుట్టు మిషన్లను అనుసంధానం చేస్తామన్నారు. అంతేగాక ప్రభుత్వ పరంగా పాఠశాలల్లో సరఫరా చేసే దుస్తులను ఈ మహిళలకే అప్పగించే ప్రయత్నం చేస్తానన్నారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, ఎంపీపీ చిట్ల జయశ్రీఉపేందర్‌రెడ్డి, కడియం కావ్య, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షకార్యదర్శులు బస్వగాని శ్రీనివాస్‌రెడ్డి, గవ్వల మల్లేశం, నాయకులు బొల్లంపెల్లి నాగేందర్, దూసరి గణపతి, బూడాద జయ రాజేశ్వర్‌గౌడ్, చిట్ల స్వరూపరాణిభూపాల్‌రెడ్డి, చౌదరపెల్లి శ్వేతపూర్ణచందర్, బర్ల మాదవికుమార్, గువ్వల రవి, కత్తుల శ్రీపాల్‌రెడ్డి, ఉడుగుల భాగ్యలక్ష్మి, గట్టగల్ల శ్రీహరి, ఏదునూరి వీరన్న, గుర్రం బాలరాజుగౌడ్, దూసరి సోం నర్సయ్య, గొరిగె మల్లయ్య, కొత్తకొంగ గంగాధర్, విష్ణు పాల్గొన్నారు.

# కడియంను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి



రఘునాథపల్లి : ప్రచారం చేస్తున్న నాయకులు

రఘునాథపల్లి, నవంబర్ 17 : స్టేషన్‌ఘన్‌పూర్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి గెలుపుతోనే నియోజకవర్గం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందని జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్, గ్రామ క్లస్టర్ ఇన్‌చార్జి మారుజోడు రాంబాబు అన్నారు. ఈ సందర్భంగా వారు మండలంలోని గోవర్ధనగిరిలో శుక్రవారం పలువురు బీఆర్‌ఎస్ నాయకులు, గ్రామస్తులతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. అదే విధంగా ఇబ్రహీంపూర్, కంచనపల్లి, ఖిలాషాపురం గ్రామాలతో పాటు ఆయా గ్రామాల్లో గ్రామ అధ్యక్షుడు, క్లస్టర్ ఇన్‌చార్జిలతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ పదేళ్లుగా చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ కొత్తగా మ్యానిఫెస్టోలో పెట్టిన సంక్షేమ పథకాలను గడుప గడుపకూ వెళ్లి ఓటర్లకు వివరిస్తూ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శంకరి అనితా శ్రీనివాస్, గ్రామ అధ్యక్షుడు సదానందం, ఉప సర్పంచ్ స్వప్న-రాజు, నాయకులు లోకుంట్ల సృజన్, కుర్ర కమలాకర్ ముప్పిడి యాదగిరి, దొనికెల రమాదేవి, హైమవతి, రాజు, నరేందర్, సైదులు, బీఆర్‌ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

### మచ్చలేని నాయకుడిని గెలిపించండి

లింగాలఘనపురం: మచ్చలేని కడియం శ్రీహరిని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గం అనేక అద్భుత ఫలితాలను సాధిస్తుందని కడియం ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కడియం కావ్య అన్నారు. మండలకేంద్రంలో శుక్రవారం ఇంటింటా కడియం శ్రీహరి గెలుపు కోరుతూ ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కడియం శ్రీహరి ముప్పై ఏళ్లుగా రాజకీయాల్లో ఉంటూ ఉమ్మడి వరంగల్ జిల్లాను ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ఒక్కసారి ఆశీర్వదించి అవకాశం కలిగించాలని ఓటర్లను ఆమె అభ్యర్థించారు. బీఆర్‌ఎస్ మండలాధ్యక్ష కార్యదర్శులు బస్వగాని శ్రీనివాస్‌గౌడ్, మల్లేశం నాయకులు పెండ్యాల కొండల్‌రావు, వీరన్న, నాగేందర్, గణపతి, ఎడ్ల రాజు, కవితావెంకటేశ్, శ్రీపాల్‌రెడ్డి, శ్రీహరి, గంగాధర్, బెజ్జం అశోక్, కే వీరస్వామి, అబ్బులు, కుమారస్వామి , బాలరాజు, విష్ణు పాల్గొన్నారు.



లింగాలఘనపురంలో మాట్లాడుతున్న కడియం కావ్య



కడియంకు మద్దతు తెలుపుతున్న గ్రామ కుల సంఘాలు

## కడియం శ్రీహరికే సంపూర్ణ మద్దతు..

### కుల సంఘాలు ఏకగ్రీవంగా తీర్మానాలు

ధర్మసాగర్, నవంబర్ 17: స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరికే తమ సంపూర్ణ మద్దతును మండలంలోని పెద్దపెండ్యాల గ్రామంలోని రెడ్డి, కుమ్మరి, రజక, యాదవ, పద్మశాలీ, వడ్డెర, డక్కలి, మూన్నూరుకాపు, గౌడ సంఘం సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానాలు చేశారు. మాజీ సర్పంచ్ తోట స్రవంతి, మాజీ ఎంపీటీసీ తోట నాగరాజు ఇంటి వద్ద శుక్రవారం కుల సంఘాలు ప్రత్యేక సమావేశాలను నిర్వహించారు. ఈ సమావేశంలో కడియం శ్రీహరికే మా సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ఏకగ్రీవంగా తీర్మానాలు చేసి, హర్షం వ్యక్తం చేశారు. ఈ నెల 30న నిర్వహించే ఎన్నికల్లో కడియం శ్రీహరి కారు గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని తీర్మానంలో పేర్కొన్నారు. ఆయా కుల సంఘాల అధ్యక్షుడు రాజ్‌కుమార్ యాదవ్, ఇంజపురి వెంకట్రాజం, బత్తిని రవీందర్‌గౌడ్, లక్కిరెడ్డి లింగారెడ్డి, భిక్షపతి పటేల్, జనార్దన్, సమ్మయ్య కుల సంఘాల సభ్యులు పాల్గొన్నారు.